ముగిసిన టోకెన్ సమ్మె

అశ్వారావుపేట టౌన్: సమ్మెలో పంచాయతీ కార్మికులు

ములకలపల్లి: ఎంపీడీవోకు వినతి ఇస్తున్న కార్మికులు

ఇల్లెందు: శిబిరం వద్ద మాట్లాడుతున్న కోరం కనకయ్య

దుమ్ముగూడెం : మాట్లాడుతున్న నున్నా వీరభద్రం

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 28: హామీల అమలు, సమస్యల పరిష్కారం డిమాండుతో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన రెండు రోజుల టోకెన్ సమ్మె శనివారంతో ముగిసింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించకపోతే జనవరి 4వ తేదీ నుంచి నిరవధిక సమ్మె తప్పదని స్పష్టం చేశారు. వెంకట్, నర్సింహారావు, ముత్తారావు, వెంకట్, విజయ్, కన్నారావు పాల్గొన్నారు.

జూలూరుపాడు, డిసెంబర్ 28: ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. జమలయ్య, గోపాలరావు, యూసఫ్, నరేష్ పాల్గొన్నారు.

ములకలపల్లి, డిసెంబర్ 28: పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో రేవతికి ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు వినతిపత్రం సమర్పించారు. షేక్ జబ్బార్, నిమ్మల మధు, నరాటి రమేష్, గంటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 28: పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో శనివారం నిరసన దీక్ష నిర్వహించారు. దీనిని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య ప్రారంభించారు. మాచర్ల శ్రీనివాస్, ఎండీ యూసుఫ్, దుంపల అమర్‌నాథ్, కిషోర్ కుమార్, సలీం రామకృష్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వంతో మాట్లాడతా'

ఇల్లెందు, డిసెంబర్ 28: మున్సిపల్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం సందర్శించారు. నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, యాకూబ్ షావలి, రాంసింగ్, తోడేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, డిసెంబర్ 28: పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కనీస వేతనం ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకుడు నున్నా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజేష్, సన్యాసిరావు, వెంకటేశ్వర్లు, సునీత, రమేష్ పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, డిసెంబర్ 28: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబి.నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాండవుల రామనాథం, బయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, వెంకన్న, పుల్లయ్య, రాజేష్, రవి, శ్రీను, సునీత, భాస్కర్ పాల్గొన్నారు.

భద్రాచలం, డిసెంబర్ 28: గ్రామ పంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురిచేసి పస్తులుంచిన ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి అన్నారు. పంచాయతీ కార్మికుల సమ్మె రెండవరోజుకు చేరింది. నాగరాజు, రత్నం, మనోజ్‌రెడ్డి, వీరన్న, విజయ, భాను, అనసూయ పాల్గొన్నారు.

పినపాక, (కరకగూడెం)డిసెంబర్ 28: రెండు రోజులుగా దీక్షలు చేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ కరకగూడెం మండల అధ్యక్షుడు రావుల సోమయ్య కోరారు. ఆయన శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఊకె రామనాథం, పాయం నర్సింహారావు, గొగ్గెల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ : మాట్లాడుతున్న ఎంబీ నర్సారెడ్డి

భద్రాచలం : సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

పినపాక : సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 28: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆదివారం కృతిక దీపోత్సవం సందర్భంగా నిత్యకల్యాణం ఉండదని ఈవో రమాదేవి తెలిపారు.

ఐలూ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 28: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ) క్యాలెండర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఐలూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ ప్రసాదరావు, రమేష్‌కుమార్ మక్కడ్, బాధ్యులు జీకే అన్నపూర్ణ, పాయం రవివర్మ, అరికాల రవికుమార్, బండారు అరుణ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను ప్రజలకు వివరించాలి

మాట్లాడుతున్న పోస్టల్ ఎస్పీ వీరభద్రస్వామి

పాల్వంచ, డిసెంబర్ 28: పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు అధికారులు, సిబ్బంది వివరించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ ఎస్పీ వీరభద్రస్వామి కోరారు. వారితో ఆయన శనివారం స్థానిక పోస్టల్ కార్యాలయంలో సమావేశమయ్యారు. పాల్వంచ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వీరన్న, ఐపీపీబీ మేనేజర్ సంజయ్, మెయిల్ ఓవర్సీస్ దుర్గాప్రసాద్, పాల్వంచ సబ్ పోస్ట్‌మాస్టర్ నాగమణిషా, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు బండి ఎల్లారావు, తిలక్, రామారావు, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

రేసు టైగర్ జట్టుకు జెర్సీలు అందజేత

బీఆర్ఎస్ నాయకులు అందించిన జెర్సీలతో రేసు టైగర్ జట్టు

దుమ్ముగూడెం, డిసెంబర్ 28: దుమ్ముగూడెం మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా రేసు టైగర్ జట్టుకు బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో-కన్వీనర్‌లు కణితి రాముడు, జానీపాషా ఆధ్వర్యంలో శనివారం జెర్సీలను అందజేశారు. ఆ జర్సీలతో రేసు టైగర్ జట్టు క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాస్, కణితి లక్ష్మణుడు, తునికి కామేశ్వరరావు, వాగే కృష్ణ, టీం నిర్వాహకులు రేసు శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శన

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 28: స్థానిక పోలీస్ స్టేషన్‌ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శనివారం సందర్శించి, రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతల వివరాలను ఎస్సై చంద్రశేఖర్ నుంచి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల అమ్మకాలు-కొనుగోళ్లపై గట్టి నిఘా ఉంచాలని, రాత్రి వేళ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

చుంచుపల్లి, డిసెంబరు 28: అప్పుల బాధతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని రామవరం మేషన్ కాలనీకి చెందిన కార్మికుడు భూక్యా రవి(35), తాపీ పనులతోపాటు పాల వ్యాపారం చేస్తున్నాడు. ఈ వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేకపోయాడు. ఈ బాధతో ఎస్సీబీ నగర్ వద్ద శనివారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న యలమంచి వంశీకృష్ణ

దుమ్ముగూడెం, డిసెంబర్ 28: కొనుగోలు కేంద్రానికి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మారాయిగూడెంలో జీసీసీ కొనుగోలు కేంద్రంలో నెలరోజుల క్రితం రైతులు తీసుకువచ్చిన ధాన్యం ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడంతో నిర్వాహకులు, ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్న ఈ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేయాలని, ఇక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని, లేదంటే రైతుసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సోంది అర్జున్, రేసు ధర్మయ్య, సోడి వెంకటేశ్వర్లు, అపకా భద్రయ్య, బాలరాజు, నరేష్, సోంది రాజు, తోడం ప్రసాద్, తోడం జోగారావు, గంగరాజు, సోయం రాంబాబు, కారం ముద్దరాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర హౌసింగ్ ఎండీ గౌతమ్

వివరాలు తెలుసుకుంటున్న హౌసింగ్ ఎండీ వీపీ గౌతమ్

బూర్గంపహాడ్, డిసెంబర్ 28: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర హౌసింగ్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వేపలగడ్డలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. యాప్ ద్వారా సర్వే చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు పారదర్శకంగా సర్వే జరగాలన్నారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, హౌసింగ్ శాఖ పీడీ శంకర్, అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, ఎంపీడీవో జమలారెడ్డి, తహసీల్దార్ ముజాహిద్, పంచాయతీ కార్యదర్శి బిందూష, ఆర్ఐ నర్సింహారావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న హౌసింగ్ ఎండీ గౌతమ్

భద్రాచలం, డిసెంబర్ 28: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని రాష్ట్ర హౌసింగ్ ఎండీ వీపీ గౌతమ్ కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను ఆయనకు వివరించారు.

దుప్పట్లు పంపిణీ

పాల్వంచ, డిసెంబర్ 28: పట్టణంలోని ఎర్రగుంట, పాలకోయతండా, శేఖరంబంజర, మంచికంటినగర్, ప్రశాంతకాలనీ, కేటీపీఎస్, కొమ్ముగూడెం, పాతపాల్వంచ, వికలాంగుల కాలనీ పాఠశాలల్లోని 1200 మంది నిరుపేద విద్యార్థులకు దుప్పట్లు, స్నాక్స్‌ను గ్రేస్ సర్వీస్ సొసైటీ బాధ్యులు శనివారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సర్వేను వేగవంతం చేయాలి

పాల్వంచ, డిసెంబర్ 28: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ సుజాతను మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఆయన శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌తో చర్చించారు.

ఘనంగా సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

సీపీఐ శతాబ్ది వేడుకల్లో ఎమ్మెల్యేలు కూనంనేని, పాయం, నాయకులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 28: సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మణుగూరు మండలం రామానుజరం గ్రామంలో నిర్వహించిన సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుల్లోజు అయోధ్య, సాబీర్‌పాషా పాల్గొన్నారు. అమరవీరుల స్మారక స్థూపం, సీపీఐ జెండాను ఎమ్మెల్యే కూనంనేని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు హాజరుకావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటే పేద ప్రజల హక్కుల కోసం పోరాడే పార్టీ అని, విద్యార్థి దశలో కమ్యూనిస్టు పార్టీలో అనేక ఉద్యమాలను చేసి ఎంతో మంది విద్యార్థులకు అనేక సేవలు అందించామన్నారు. కార్యక్రమంలో పిరినకి నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

108 కిలోల బెల్లం పట్టివేత

ఎక్సైజ్‌శాఖ తనిఖీల్లో పట్టుబడిన సారా బెల్లం

అశ్వాపురం/మణుగూరు టౌన్, డిసెంబర్ 28: 108 కిలోల బెల్లం పట్టివేత ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని పిచుకలతండా గ్రామానికి చెందిన బదావత్ కోటేశ్వరరావు, కొత్తగూడెం పెద్దబజారుకు చెందిన సంజయ్ లడ్డా కలిసి నాటుసారా తయారీకి వాడే ముడి పదార్థాలు బెల్లం, పటికలు తమ ట్రాలీ వాహనంలో కొత్తగూడెం నుంచి పిచుకలతండా శివారున ఉన్న అటవీ ప్రాంతానికి తరలించి నాటుసారా తయారుచేస్తున్నారు. సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించి 108 కిలోల బెల్లం, ఐదు కిలోల పటిక, 2 లీటర్ల నాటుసారాతో పాటు వారు వినియోగిస్తున్న ట్రాలీ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలంలో దొరికిన 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి వారి కేసు నమోదు చేసినట్లు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు గౌతమ్, కిశోర్ బాబు, సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, రమేష్, ప్రసన్న, శ్రీను, అమల పాల్గొన్నారు.

పర్ణశాలలో నత్తనడకన ముక్కోటి పనులు

పర్ణశాల పుణ్యక్షేత్రం పార్కింగ్ వద్ద చెత్త శుభ్రం చేయకుండా ఉంచిన దృశ్యం

పర్ణశాల గోదావరి ఒడ్డున ఇంకా సిద్ధం కాని టాయిలెట్లు

పర్ణశాల, డిసెంబర్ 28: పర్ణశాల పుణ్యక్షేత్రంలో జరిగే ముక్కోటి ఏర్పాట్లు నత్త నడకన జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ముక్కోటి సందర్భంగా ఈ నెల 31నుంచి పర్ణశాల ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. జనవరి 8వ తేదీ వరకు అవతారాలు, 9వ తేదీన తెప్పోత్సవం, 10వ తేదీన ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం, జనవరి 15వ తేదీ వరకు రాపత్తి సేవలు కొనసాగుతాయి. పర్ణశాలలో ఎంతో వైభవంగా జరిగే ముక్కోటికి యాత్రికులు భారీ సంఖ్యలో హాజరవుతారు. ఇప్పటికే అధికారులు ముక్కోటి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాల్సి ఉండగా.. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కనపడుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ముక్కోటి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా జరుగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో ముక్కోటి పనులు జరుగుతున్నప్పటికీ పంచాయతీ పరిధిలో ఉన్న పారిశుధ్య, పనులు శానిటేషన్ పనులు, యాత్రికుల కోసం చేస్తున్న ఏర్పాట్ల పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంతో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముక్కోటి ఏర్పాట్లు వేగవంతం చేసి పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని భక్తులు, ప్రజలు కోరుకుంటున్నారు.

సింగరేణి సీఎండీకి వినతి

రామవరం, డిసెంబర్ 28: సింగరేణి సెక్యూరిటీ గార్డుల ఎంపికలో పారదర్శకత పాటించాలని కోరుతూ సీఎండీ బలరామ్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ శనివారం వినతిపత్రం అందజేశారు. దళారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమాలు జరగకుండా చూడాలని సీఎండీని కోరారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 28: ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బహిరంగ చర్చావేదిక శనివారం ఇల్లెందులోని సెర్ప్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఏపీడీ రవికుమార్, ఎంపీడీవో ధన్‌సింగ్, ఏవీవోలు రమణ, అనూష, ఆంబుడ్స్‌మన్ నాగప్రకాష్, ఏపీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజుకు బేతంపూడి ఉర్సు

టేకులపల్లి, డిసెంబర్ 28: మండలంలోని బేతంపూడి హజరత్ సయ్యద్ జమలుద్దీన్ బీహారి బాబా ఉర్సు శనివారం రెండో రోజుకు చేరింది. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

వాగ్దానాలను వదిలేసిన రేవంత్ సర్కార్

అశ్వారావుపేట, డిసెంబర్ 28: కాంగ్రెస్ ఎన్నికల హామీలను రేవంత్‌రెడ్డి సర్కార్ గాలికి వదిలేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెర పాటి పుల్లయ్య ఆరోపించారు. పార్టీ స్థానిక కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ.. హామీలన్నీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. నాయకులు బి.చిరంజీవి నాయుడు, మడిపల్లి వెంకటేశ్వరరావు, సోడెం ప్రసాద్, ఎం.గంగరాజు, తగరం నిర్మల, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి గాయకుడికి అవార్డు

టేకులపల్లి, డిసెంబర్ 28: టేకులపల్లికి చెందిన గాయకుడు బొమ్మెర జగన్మోహన్‌కు 'గాన కోకిల' అవార్డును సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 'ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్' ప్రదానం చేసింది. ఆయనను పలువురు అభినందించారు.

గ్యాస్ సిలిండర్లు సీజ్

అశ్వారావుపేట, డిసెంబర్ 28: అక్రమంగా నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అశ్వారావుపేటలోని గుర్రాల చెరువు రోడ్డు లోగల సఖీ కేంద్రంలో శనివారం రెవెన్యూ అధికారులు సోదాలు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన 29 గ్యాస్ సిలిండర్లను స్వాధీనపర్చుకున్నారు. వీటిలో 26 నిండువి, మూడు ఖాళీవి ఉన్నాయి. సివిల్ సప్లై డీటీ ప్రభాకర్‌రావు ఆదేశాలతో వీటిని భారత్ గ్యాస్ గోడౌన్‌కు తరలించి భద్రపరిచారు. కనీస ప్రమాణాలు పాటించకుండా, ఇళ్ల మధ్య ఇలా నిల్వ చేసిన సఖీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటామని ప్రభాకర్‌రావు తెలిపారు. సఖీ కేంద్రంలో కేవలం ఏడు సిలిండర్లను నిల్వ చేసేందుకే అనుమతి ఉందని చెప్పారు.

టీబీ పై అవగాహన

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 28: టీబీ వ్యాధిపై మండలంలోని లచ్చగూడెంలో కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ లోహిత శనివారం అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మినీ కమ్యూనిటీ హాల్ మంజూరుకు వినతి

పాల్వంచ, డిసెంబర్ 28: స్థానిక 5వ వార్డు గాంధీనగర్‌లోని మున్సిపల్ బావి స్థలంలో మినీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అక్కడి స్థానికులు శనివారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. కొత్తపల్లి సోమయ్య, కుటుకూరి వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశ్వర్లు, చర్ల వెంకటప్పయ్య, కటుకూరి శేఖర్‌బాబు, కంచర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పవర్ బ్యాంక్ కొనివ్వలేదని ఆత్మహత్య

అశ్వారావుపేట, డిసెంబర్ 28: ఓ వివాహిత, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని బండారుగుంపు గ్రామస్తుడు గంగరాజుకు ఇద్దరు భార్యలు. తనకు సెల్ ఫోన్ పవర్ బ్యాంక్ కావాలని రెండో భార్య లక్ష్మి(22) ఎప్పటి నుంచో అడుగుతున్నా గంగరాజు కొనివ్వడం లేదు. కానీ, మొదటి భార్యకు ఇటీవల సెల్ ఫోన్ కొనిచ్చాడు. దీంతో మనస్థాపం చెందిన రెండో భార్య లక్ష్మి, శుక్రవారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించేసరికే మృతిచెందింది. ఆమె సోదరి మడకం చిన్న ఫిర్యాదుతో ఎస్సై యయాతి రాజు శనివారం కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం చేయించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

LAND FOR SALE
★ గలికపాడు గ్రామంలో (APCRDA West Zone) 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. వెంచర్లకు అనువైనది. NH-65కు 900 మీటర్లు. ఎకరం: Rs. 75 లక్షలు. 9908271237.
NT-338988

పేరు మార్పు
శ్రీనివాస్ మాశోతు (పాత పేరు), S/o. మాశోతు చక్రం, 16 సం॥లు, R/o. బిక్కుతండ సోములగూడెం, పాల్వంచ మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్ట్రం. అను నా పేరును మాశోతు విఘ్నేష్ (కొత్త పేరు), S/o. మాశోతు చక్రంగా మార్చుకున్నాను.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616